# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

సోమవారం, అక్టోబర్ 16, 2023 పేజీలు :





## కిట్స్ వరంగల్‌లో ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఆహార పంపిణీ

**హసన్పర్తి, అక్టోబర్ 15, మనం న్యూస్ :** కిట్స్ వరంగల్ సాక్ హ్యూమానిటీ క్లబ్ ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా పెద్దఎత్తున ఆహార పంపిణీ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమమును వరంగల్ మహా నగరంలో ప్రపంచ ఆహార దినోత్సవమును పురస్కరించుకొని పెద్దఎత్తున ఆహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు అని కిట్స్ వరంగల్ ప్రిన్సిపల్ ప్రో కె అశోక్ రెడ్డి తెలిపారు. స్థానిక కమ్యూనిటీలలో ఆహార భద్రత, ఆహార పోషకాలపై విద్యార్థులలో ప్రజలలో కీలక అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని కిట్స్ వరంగల్ ప్రిన్సిపల్ సగర్వంగా తెలిపారు. హ్యూమానిటీ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్), కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు ), విధ్యార్థుల ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఆహార పంపిణీ కార్యక్రమమును నిర్వహించారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి తెలిపారు. ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ ఛైర్మన్ కెప్టెన్ వి. ల క్ష్మికాంతా రావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, కిట్స్ అడిషనల్ సెక్రెటరీ, వి సతీష్ కుమార్ ప్రిన్సిపాల్ ని, కార్యనిర్వాహక సాక్ అధ్యాపక బృందమును, సాక్ హ్యూమానిటీ క్లబ్ విద్యార్థినీ విద్యార్థులను ఇట్టి కీలక సామాజిక బాధ్యత ను గుర్తెరిగి ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఆహార పంపిణీ కార్యక్రమం ను నిర్వహించినందుకు అభినందించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా కిట్స్ కళాశాలకు చెందిన హ్యూమానిటీ క్లబ్ విద్యార్థులు సంఘీభావం, సహృదయ భావాలను ప్రదర్శించి పెద్దఎత్తున ఆహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమం వరంగల్ పట్టణ ట్రైసిటీల అంతటా జరిగింది. పేదలకు ఆహార ప్యాకెట్ల, మజ్జిగ, మినరల్స్ క లిగిన నీరు పంపిణీ చేపట్టారు. సామాజిక బాధ్యతగల విద్యార్థి సంఘంగా స్థానిక కమ్యూనిటీలలో ఆహార భద్రతను పరిష్కరించడానికి క్లబ్ యొక్క నిబద్ధతను నొక్కి ఒక్కనించారు. 1945 లో యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ స్థాపన తేదీని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 16 లికిట్స్ వరంగల్ సాక్ హ్యూమానిటీ క్లబ్ ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా " పెద్దఎత్తున ఆహార పంపిణీ కార్యక్రమం నిర్వహన ఈ కార్యక్రమంను వరంగల్ మహా నగరంలో ప్రపంచ ఆహార దినోత్సవం ను పురస్కరించుకొని పెద్దఎత్తున ఆహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు అని కిట్స్ వరంగల్ ప్రిన్సిపల్ ప్రో కె అశోక రెడ్డి వెల్లడించారు.

# సర్వజన సంక్షేమమే బీఆర్ఎస్ మేనిఫెస్టో

**-దేశంలోనే గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్...**

**-అమలు చేసే హామీలే చెప్పిన సీఎం...**

**-కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్**




**కాజీపేట, అక్టోబర్ 15, మనం న్యూస్ :** సర్వజన సంక్షేమమే బీఆర్ఎస్ మేనిఫెస్ట్ అని, దేశంలోనే గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్ట్ ప్రకటించిన సందర్భంగా కాళోజీ కళాక్షేత్రం వద్ద బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి సంబరాలు చేశారు. ప్రజలకు స్వీట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోసం కాకుండా ప్రజల సంక్షేమానికి ఉద్దేశించేలా మెనిఫెస్ట్ ఉందని అన్నారు. అన్ని వర్గాలకు అండగా బీఆర్ఎస్ పార్టీ మెనిఫెస్ట్ ఉందని తెలిపారు. ఇప్పటికే బీఆర్ఎస్ పాలనలో 1000 పైగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, దానితో పాటు 9 సంవత్సరాలలో దేశంలోనే ప్రథమంగా తెలంగాణ ఎదిగిందన్నారు. కేసీఆర్ బీమాతో 93 లక్షల కుటుంబాలకు బీమా ధీమా అందుతుందని, తెలంగాణ అన్నపూర్ణ పేరుతో రేషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికీ సన్నబియ్యం పంపిణీ వంటి వినూత్న హామీని కేసీఆర్ ఇచ్చారని వివరించారు. ఇక ఆసరా పెన్షన్‌ను దశల వారిగా పెంచుతూ 5000 చేయడం, దివ్యాంగుల పెన్షన్ ను 6000 పెంచడం, రైతుబంధు సాయం పెంపు 10,000 నుంచి 16,000 పెంపు, సౌభాగ్యలక్ష్మి - మహిళలకు ప్రతీ నెల 3000, రూ. 400 లకే గ్యాస్ సిలిండర్ అందజేత, కేసీఆర్ ఆరోగ్య రక్ష ద్వారా వైద్య సాయం 15 లక్షలకు పెంపు, స్థలం లేని వారికి ప్రభుత్వ స్థలాలు అందిస్తామని, అనాథ పిల్లలకు ప్రత్యేక ప్రణాళిక, అసైన్డ్ భూములకు పూర్తి హక్కులు, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వంటి వినూత్న ఎన్నికల హామీలు అన్ని వర్గాలకు అండగా నిలిచేవని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి పథంలో బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ 9 ఏండ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. ఓరుగల్లు నగరం ఇప్పటికే ఎడ్యుకేషనల్ హబ్ గా, హెల్త్ హబ్ గా, స్పిరుచువల్ హబ్, ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. అభివృద్ధే ఎజెండాగా ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నిలవబోతోందని అన్నారు. పశ్చిమలో దాస్యం వినయ్ భాస్కర్ గెలుపు తథ్యం అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జరగని, అమలు కాని అనేక సంక్షేమ కార్యక్రమాలు ఈ 9 ఏండ్లలో అమలయ్యాయని వివరించారు. అమలుకు సాధ్యమయ్యే హామీలను మాత్రమే కేసీఆర్ ఇచ్చారని తెలిపారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ, వినయన్నను ఆదరించి, గెలిపిస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, నెక్కొండ కిషన్, డివిజన్ అధ్యక్షులు సుగుణాకర్‌రెడ్డి, రాజు, కోటేశ్వర్, అనిల్, బీఆర్ఎస్ నాయకులు రఘు, లక్ష్మణ్, స్నేహిత్, శ్రీధర్ రావు, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పరకాలలో బైరి రవికృష్ణ గౌడ్ పాగా వేసేనా



**కాజీపేట, అక్టోబర్ 15, మనం న్యూస్ :** బిసి సంక్షేమ సంఘాల రాష్ట్ర అధ్యక్షుడిగా హనుమకొండ వడ్డేపల్లికి చెందిన బైరి రవికృష్ణ గౌడ్ను కాంగ్రెస్ అభ్యర్థిగా పరకాల బరిలోకి దించాలని కాంగ్రెస్ అధిష్టాన వర్గం ఆలోచిస్తుందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సీనియర్ బీసీ నాయకులు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య పార్టీని వీడి బీసీలకు కాంగ్రెస్ పార్టీలో స్థానం లేదని పార్టీని వీడడం, కాంగ్రెస్ ఆ లోటును రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా అన్ని బిసి కుల సంఘాలను సమీకరించి గత కొన్ని సంవత్సరాల నుండి బీసీల సంక్షేమమే తన ధ్యేయంగా పనిచేస్తున్న రవి కృష్ణ గౌడ్ ను పరకాలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయిస్తే, ఇప్పటికే బిఆర్‌యస్ ప్రభుత్వంలో గౌడ్లకు అన్యాయం జరిగినదని గౌడ కులస్తులు ఆలోచిస్తున్న సమయంలో వారి సంఘానికి పరకాల అభ్యర్థిగా ఇవ్వడం వలన పరకాల నియోజకవర్గం లో గల గౌడ కులస్తుల ఓట్లు దాదాపు 35 వేల ఓట్లతో పాటు మిగిలిన బీసీ కుల సంఘాలను సమీకరించి గెలుపు దిశగా నడుస్తాడని భావించి కాంగ్రెస్ అధిష్టాన వర్గం బైరి రవికృష్ణ గౌడ్ వైపు చూస్తున్నట్టు తెలుస్తుంది. దీనివలన కాంగ్రెస్లో బీసీలకు ప్రాతినిధ్యం ఇస్తున్నామని, మిగిలిన బీసీ కుల సంఘాలతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర అధ్యక్షుడిగా సమర్థంగా పనిచేస్తున్న బైరీ రవికృష్ణ గౌడ్కు అభ్యర్థిత్వం ఇస్తే పరకాలలో గట్టెక్కగలమని కాంగ్రెస్ భావిస్తున్నది. ఇటీవల హైదరాబాదులో బీసీల గర్జన పేరుతో భారీ బహిరంగ సభ జరపడం, గౌడ గర్జన పేరుతో వరంగల్ జిల్లా కేంద్రంలో చేసిన బహిరంగ సభకు అన్ని గౌడ సంఘాల మద్దతుతో సభ జరుగుతే సమావేశ స్థలం సరిపోకపోవడం బైరి రవి కృష్ణ పై గౌడులకే కాకుండా అశేష బీసీల కు ఉన్న నమ్మకం అని, కాంగ్రెస్ అధిష్టానం చేయించిన సర్వేలు కూడా బైరి రవికృష్ణ అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని గౌడ సంఘాలు ఐక్యమత్యంగా రవికృష్ణకు మద్దతు తెలపడం విశేషం .రెండో విడతలో బైరి రవికృష్ణకి అభ్యర్థిత్వం ఖరారు అవుతుందని తెలుస్తుంది.

## బాలా త్రిపుర సుందరిగా భద్రకాళి అమ్మవారు



**వరంగల్ కల్చరల్, అక్టోబర్ 15, మనం న్యూస్ :** నగరంలోని ప్రసిద్ధిగాంచిన భద్రకాళి అమ్మవారి దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉదయం బేరి పూజ జరిపిన అనంతరం ఉత్సవాల ధ్వజారోహణం జరిపారు. ఆదివారం అమ్మవారిని బాల త్రిపుర సుందరిగా అలంకరించి పూజారాధనలు జరిపిన తర్వాత అమ్మవారిని ఉదయం వృషభ వాహన సేవ మీద సాయంకాలము మృగ వాహన సేవ మీద ఊరేగించారు. వృషభ వాహన సేవ మీద ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల ధర్మ, శ్రద్ధ, మృగ, వాహన సేవ మీద ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల చెంచలత్వాన్ని వీడి మనసు సాధనలో నిమగ్నమై సాధకుడి సాధన సక్రమంగా సాగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు అన్నారు.

## కేసిఆర్ భీమా పేదవాడి ధీమా

### -బిఆర్ఎస్ మానిఫెస్టో పై ఎంపీపీ చంద్రమోహన్

**కేసముద్రం అక్టోబర్ 15 మనం న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మానిఫెస్టో బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని, బంగారు తెలంగాణకు బాటలు వేస్తుంది అని ఎంపీపీ చంద్రమోహన్ తెలిపారు, ఆరోగ్యశ్రీ ని 15 లక్షలకు పెంచటం ఆరోగ్య తెలంగాణ కు దారి తీస్తుందని తెలిపారు, కెసిఆర్ మాత్రమే తెలంగాణను దేశం లో నంబర్ వన్ చేశారని, మళ్ళీ గెలిసి ముఖ్యమంత్రి అయి బంగారు తెలంగాణ ను చేస్తారని , ప్రజలందరూ మల్లోకసారి కార్ గుర్తు పై ఓటు వేసి , తెలంగాణ రాష్ట్రాన్ని ముందు కు తీసుక వెళ్ళాలని విజ్ఞప్తి చేశారు



## బీసీ కులాల ఐక్య కార్యచరణ కమిటీ సమావేశం



**కేసముద్రం-అక్టోబర్ 15 మనం న్యూస్:** ఆదివారం మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో బీసీ కులాల ఐక్య కార్యచరణ కమిటీ సమావేశం కన్వీనర్ కొలిపాక వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు.వివిధ కుల సంఘ బాధ్యులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల సమస్యలు,బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై సమాలోచనలు చేశారు.దేశంలోనే మొట్టమొదటిసారిగా కుల గణన చేసిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేసి వారు మాట్లాడుతూ దేశంలోని మిగిలిన రాష్ట్రాలన్నీ తక్షణమే జన గణన,కుల గణన చేపట్టాలని,ప్రతీ సంవత్సరము నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పిస్తూ జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలని,దామాషా ప్రకారం బీసీల రిజర్వేషన్లకు పార్లమెంటు బిల్లును ఆమోదించి ఈ ఎలక్షన్లలో అమలు చేయాలి అని కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు సామల నర్సయ్య,కోశాధికారి మామిడాల శ్రీనివాస్,వివిధ కుల సంఘ బాధ్యులు జూకంటి కుమార్,కంచ వెంకన్న,జి రామ్ చందర్,కే మురళి,పరాంకుశం శ్రీహరి,పోకల శ్రీనివాస్,ఎస్ ఉపేందర్,జి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి మిత్రమండలి ఆధ్వర్యంలో దేవినవరాత్రోత్సవాలు ప్రారంభం

**కేసముద్రం అక్టోబర్ 15 మనం న్యూస్:** శ్రీ వాసవి మిత్రమండలి ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్యభవన్ లో 14వ వార్షిక దేవినవరాత్రోత్సవాలు ప్రారంభించడం జరిగింది . మొదటి రోజు గ్రామప్రదక్షణ లోభాగంగా గ్రామంలో ని శ్రీరామ మందిరం లోని వాసవి అమ్మవారికి , అయ్యప్ప టెంపుల్ లోని మాలికీపురత్తుమాతకు , శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం లోని భూ, నీలా దేవి లకు , గ్రామదేవత ముత్యాలమ్మ వారికి , సాయిబాబా ఆలయం లో కొలువుదీరనున్న



శారదాదేవి అమ్మవారికి అలాగే భక్తాంజనేయస్వామికి , వీరబ్రహ్మేంద్ర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారి ఉత్సవాలు ప్రారంభించడం జరిగింది. ఈ రోజు బాలా త్రిపురసుందరీ దేవి గా అలంకరించడం జరిగింది . అనంతరం సామూహిక లక్షకుంకుమార్చన కార్యక్రమం జరిగింది

## క్రీస్తులో ధైర్యముగా జీవించాలి

### సిస్టర్ షకీనా గ్లోరీ కాలేబ్

**మూసాపేట, అక్టోబర్ 15, మనం న్యూస్ :** బెరాకా మినిస్టర్ మూసాపేట ప్రధాన మందిరంలో క్రీస్తు మహిమార్ధమయి జీవించాలని సిస్టర్ శకీనా గ్లోరీ కాలేబ్ అన్నారు.



## నిరుద్యోగుల ఆత్మహత్యలన్నీ ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే

**డోర్నకల్ అక్టోబర్ 15 మనం న్యూస్:** : నిరుద్యోగుల ఆత్మహత్యలన్ని ముమ్మాటికి ప్రభుత్వ హత్యలేనని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరశురాములు ఆరోపించారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీలోని మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై ఆర్ అండ్ బి అతిథి గృహం ముందు ప్రవల్లికకు న్యాయం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ అధ్యక్షులు బాష్పంగు మహేందర్ ఆధ్వర్యంలో ప్రవల్లిక చిత్రపటాలు,క్రొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరుశురాములు, డోర్నకల్ నియోజకవర్గ మహిళ కన్వీనర్ జినక సువార్త కృష్ణమూర్తి లు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే నీరు, నిధులు,నియామకాలు వస్తాయి,మనది మిలుగు బడ్జెట్ ఉన్న రాష్ట్రం,బంగారు తెలంగాణ ఐతది అని చెప్పి కల్లబొల్లి మాటలతో వందలాది మంది బహుజన విద్యార్థుల బలిదానాల పునాధులపై అధికారాన్ని చేపట్టి తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ఉద్యోగ ప్రకటన చేయకుండా, ఉద్యోగాలు ఇవ్వకుండా




నిరుద్యోగులని వంచించి తీరా ఎన్నికల ముందు నోటిఫికేషన్ జారీ చేసి ఉద్యోగ పరీక్షలలో పేపర్ లీక్ చేసి 40 లక్షల నిరుద్యోగులను రోడ్డునపడేసిన సందర్భాన్ని బహుజన సమాజం చూసిందని మళ్లీ అన్ని పరీక్షలను ఒకేసారి నిర్వహించడానికి నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులను గందరగోళనికి నెట్టేసి తల్లిదండ్రులు కాయకష్టం చేసి నెత్తురు నీరు చేసుకుని తమ బిడ్డలు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని అప్పో, సప్పో చేసి లక్షల రూపాయలు పోసి కోచింగ్ ఇప్పిచ్చిన సందర్భంగా నిరుద్యోగ పిల్లలు ఆందోళన చెంది ఏ ఉద్యోగానికి ఎప్పుడు ప్రిపరేషన్ అయి పరీక్ష రాయాలో తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్న సందర్భంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి పరీక్షలు రద్దు కావడం వలన ఇటు ఉద్యోగాలు రాక అటు తల్లిదండ్రులకు తమ ముఖం చూయించలేక నిరుద్యోగ బహుజన బిడ్డలు ఆందోళన చెంది హత్మహత్యలతో పిట్టల్ల రాలిపోతున్నారని, బహుజన బిడ్డల ప్రాణాలు బలిదానం తీసుకునే ఈ ప్రభుత్వానికి,బిఆర్ఎస్ లీడర్లకు ఓట్లు అడిగే అర్హత లేదని ఓట్ల కోసం వస్తే కుక్కల కొట్టినట్టు కొట్టి ఊరిపొలిమేరకు తరమాలని అన్నారు.దొరల ఆధిపత్యం కలిగిన పార్టీల స్వభావం ఇంతేనని అన్నారు. వచ్చేది బహుజన రాజ్యమని,బహుజన రాజ్యంలో ఆంధ్రాలో చంద్రబాబు నాయుడుకి ఏగతి పట్టిందో తెలంగాణలో కేసీఆర్ కుటుంబానికి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి నాయకత్వంలో బహుజనులకు రాజ్యాధికారం వస్తే విద్య,వైద్యం, ఉపాధి ప్రతి ఒక్కరికి ఉచితంగా అందుతుందని దొరల చేతిలో వంచించబడిన బహుజనులు తల ఎత్తుకొని ఆత్మగౌరవంతో బతికే పరిస్థితులు వస్తాయని కాబట్టి బహుజనలంతా కలిసికట్టుగా బి ఎస్ పి పార్టీతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిఎస్పీ కేవీ జిల్లా కార్యదర్శి ఏడెల్లి అఖిల్,బిఎస్పీ డోర్నకల్ అసెంబ్లీ కోశాధికారి కొండ్రు పరశు రాములు,మరిపెడ మండల అధ్యక్షులు జినక కృష్ణమూర్తి,నాయకులు ఆంగోత్ రంజాన్ నాయక్, పత్తేపురపు అర్జయ్య,యాకయ్య, మహేష్,టి నాగేష్,నిరుద్యోగులు అక్కినపెల్లి వెంకటసాయి,భాషిపంగు చైతన్య, వరుణ్ రాజ్, ఆంగోత్ చరణ్ నాయక్,ఎస్కె వషీమ్,రుచిత్, సిద్దు, మన్దీప్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లిలో కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా వలసలు

### - చిట్యాల తిరుపతి రెడ్డి

**నల్లబెల్లి, అక్టోబర్ 15, మనం న్యూస్:** నల్లబెల్లి మండల కేంద్రంలోని నందిగామ గ్రామం నుండి గ్రామ అధ్యక్షుడు మోహన్, గ్రామ యూత్ అధ్యక్షులు మర్రి నాగరాజు, భూక్య మధు గార్ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాజీనామా చేసి నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సమక్షంలో వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాధరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. పార్టీలో చేరిన వారి వివరాలు భూక్య నరేష్, మూడు సురేష్, మూడు రాకేష్, పోరిక విజయ్, పోరిక వినోద్, పోరిక ధనుష్, పోరిక సందీప్, పోరిక ప్రవీణ్, మూడు జవహర్ లాల్, వాంకుడోత్ తిరుపతి, గూగులోత్ ప్రభాకర్, గుగులోత్ ప్రశాంత్, పోరిక విక్రమ్, ఇస్లావత్ భరత్, భూక్య సంతోష్, భూక్య రాజేందర్, భూక్య సునీల్, భూక్య రాజేందర్, అమ్మ రాజు, అంగోత్ ప్రభాకర్, పోరిక అనిల్, గుండె కుమారస్వామి, కడారి శివ. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి



రెడ్డి మాట్లాడుతూ ఈ చేరికలు కేవలం ఆరంభం మాత్రమే, ముమ్ముందు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ఆసక్తిగా ఉన్నారని అన్నారు. ప్రజలు కెసిఆర్ నాయకత్వం పై పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని, ఈసారి నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే మన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, బీసీ సెల్ మండల కార్యదర్శి నల్గొండ సుధాకర్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్, మండల నాయకులు జంగిలి శంకరయ్య, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దుగ్గిరే నవీన్, నందిగామ బూత్ కమిటీ మెంబర్ భూక్య గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**హసన్‌పర్తి, అక్టోబర్ 15, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55 వ డివిజన్ చెందిన బిజెపి, టిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఆదివారం హనుమకొండలోని కాంగ్రెస్ భవన్ లో జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భీమారం మాజీ సర్పంచ్ అయిన బూర సారంగపాణి 55 వ డివిజన్ అధ్యక్షులు సంఘాల ప్రేమ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు మార్క రాజు సహకారంతో 55 వ డివిజన్ చెందిన బిజెపి అధ్యక్షులు బూర శ్రీకాంత్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు మీసాల విజయ్ బిజెపి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వందమంది కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగళ్ళపల్లి తిరుపతి, యువజన కాంగ్రెస్ నాయకులు సంఘాల చిట్టిబాబు, సంఘాల వీనస్, అల్లం రాకేష్, నవీన్, సుమన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక మెజార్టీతో కడియం శ్రీహరిని గెపించాలి

### -జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి



**లింగాల ఘనపురం, అక్టోబర్ 15, మనం న్యూస్ :** బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు స్థానిక జేడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వనపర్తి, నేలపొగుల, వడ్డీచర్ల, కొత్తపల్లి, నవాబు పేట, పటేలు గుడెం గ్రామాలల్లో పదకొండు బూత్ కమిటీలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మెనిపోస్టు అద్భుతంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్, సర్పంచ్ ధుసరి గణపతి. ఉంగరాల శ్రీధర్, కడారి కృష్ణ. బూడిద జయ రాజేశ్వర్, దేవేంద్ర, మోహన్ రెడ్డి, ఎంపిటిసిలు గోలి రాజీరెడ్డి, తీగల సిద్దు గౌడ్, మండల నాయకులు బోయినీ, వట్టిపల్లి సంపత్, ఆయా గ్రామశాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆరే

### -బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి



**నర్మెట్ట, అక్టోబర్ 15, మనం న్యూస్ :** రాబోవు ఎన్నికల్లో టిఆర్ఎస్ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతారని పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రెడ్డి మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేషు, ఎంపిపి తేజావత్ గోవర్ధన్, జడ్పిటిసి మాలోత్ శ్రీనివాస్, జెడ్పీ కో ఆప్షన్ ఎండి గౌస్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మెనిఫెస్టో ప్రవేశపెట్టిన సందర్భంగా నర్మెట్ట చౌరస్తాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ప్రజలు ఆదివారం బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు జనగామలో తలపెట్టిన కేసీఆర్ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కంచి రాజలింగం,ఎంపిటిసి లు, సర్పంచులు, నాయకులు, చంద్రయ్య, గొల్లపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**రాయపర్తి, అక్టోబర్ 15, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి పేద ఇంటికి రైతు బీమా తరహాలోనే ఎల్ఐసీ ద్వారా 5 లక్షల రూపాయల జీవిత బీమ అదివారం తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ 2023 ఎన్నికల మెనిఫెస్టో ను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన సందర్భంగా రాష్ట్ర పంచాయతీ, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మిఠాయి లు పంపిణీ చేసి కృతజ్ఞతలు తెలిపిన మండల పార్టీ నాయకులు, రాయపర్తి మండల ఎంపిపి జినుగు అనిమి రెడ్డి, జడ్పీటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, జిల్లా పార్టీ నాయకులు వనజారాణి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండీ నయీమ్, గబ్బెట బాబు, ఉండటి సతీష్, మంత్రి పీఏ మార్గం సారంగం, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజు నాయక్, ఎస్సి సెల్ అధ్యక్షుడు, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రెంటల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ ఉస్మాన్, సర్పంచ్ లు లేతాకుల యాదవ రెడ్డి, గాదె రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, జగన్, పార్టీ నాయకులు చందు నాయక్, యూత్ నాయకులు సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, బల్లెం శేఖర్, ఎండీ మోహినొద్దీన్, బాలు నాయక్, ఐత రవి, ప్రవీణ్, కృష్ణ కాంత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ టికెట్ సింగపురం ఇందిరకే

### -స్టేషన్ఘన్పూర్‌లో కార్యకర్తల సంబరాలు



**స్టేషన్ఘన్పూర్, అక్టోబర్ 15, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల్లో సింగపురం ఇందిరకు అవకాశం కల్పించింది. ఈ మేరకు ఆమె పేరును ప్రకటించింది స్టేషన్ఘన్పూర్ స్థానం నుండి 11 మంది అభ్యర్థులు బరిలో నిలువగా అధిష్టానం ఇందులకు అవకాశం కల్పించింది. అయితే గతంలో ఇందిర ఇదే స్థానం నుండి నిలబడగా 65 వేల ఓట్లు సాధించి అప్పటి టిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తాటికొండ రాజయ్య మీద ఓడిపోయింది. అయితే ఈసారి మళ్లీ టిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి, కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర బరిలో దిగనున్నారు. అయితే ఇప్పటికే కడియం శ్రీహరి ప్రచారాన్ని ముమ్మరం చేసి తిరుగుతున్నాడు. కాంగ్రెస్ అభ్యర్థి కోసం గ్రామాలలో కార్యకర్తలు, నాయకులు గ్రామ గ్రామాన తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఇద్దరి ప్రచారం చెరి సమానం అన్నట్టుగా జరుగుతున్నది. ఇంద్రకు టికెట్ కేటాయించడంతోటి స్టేషన్ ఘనపురం మండల కేంద్రంలో స్వీట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాలలో సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తప్ప కుండా ఎన్నికలలో విజయం సాధిస్తుందన్నారు..

# పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పిన దొంతి



**చెన్నారావుపేట, అక్టోబర్ 15, మనం న్యూస్ :** చెన్నారావు పేట మండల కేంద్రం తో పాటు అక్కల్ చెడ (కట్టాయ పల్లి), నుండి బిజెపి, బిఅరెస్ కి రాజీనామ చేసి ఆదివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నూతనంగా పార్టీలో చేరిన వారిలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొంత సురేష్, యువజన నాయకుడు వనవర్తి శోభన్ కుమార్, జిడ్డి బాబు, జిడ్డి ప్రవీణ్, పడిదం పవన్, గొడిశాల రాజు, గాధగోని విక్రమ్, మౌనిక్ రెడ్డి, నాగరాజు, వినోద్, నవీన్, జంగిలి శివకోటి, వంశీ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి, వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేశ్ యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సర్పంచ్ సిద్దేన రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్, ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్, నాయకులు భూక్య సురేష్, వీరు నాయక్, కర్నాకర్ రెడ్డి, పోలెపెల్లి భిక్షపతి, జోరు వీరయ్య, లక్క కుమారస్వామి, తేజవత్ శివ, పడిదం రాకేష్,స్వామి, సంతోష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట నియోజకవర్గంలో దొంతి గెలుపు ఖాయం



**చెన్నారావుపేట, అక్టోబర్ 15, మనం న్యూస్ :** దొంతి నర్సంపేట ఎమ్మెల్యే గా మరొకసారి గెలవడం ఖాయమన్న మండల పార్టీ ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తలు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల తొలి జాబితాలో నర్సంపేట నుండి దొంతి మాధవ రెడ్డి కి నర్సంపేట టికెట్ కేటాయించడాన్ని హర్షిస్తూ చెన్నారవుపేట మండల కేంద్రంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్న కార్యకర్తలు, అభిమానులు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకునే మాజీ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నన్ను బొయిన రమేష్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లక్క రాజు, లక్క విజేందర్, కొల విజయ్, జెట్టబోయిన బద్రయ్య, హంస బద్రయ్య, కుండే రవి, పిట్టల విజయ్, పుప్పాల శ్రీను, గుంజే రమేష్, ముత్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు : బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా



**జిడబ్ల్యూఎంసీ, అక్టోబర్ 15, మనం న్యూస్ :** నేడు 16 వ తేదీ (సోమవారం) జి డబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు జిడబ్ల్యూఎంసి కార్యాలయానికి రాకూడదని ఆయన కోరారు.

## వరంగల్ తూర్పులో కాంగ్రెస్‌కు భారీ షాక్



**వరంగల్ టౌన్, అక్టోబర్ 15, మనం న్యూస్ :** 19 వ డివిజన్ కు చెందిన కలకొట్ల తరుణ్ వారి మిత్ర బృందం కు ఆదివారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్ బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వారి బృందంని కడుపున పెట్టి కాపాడుకునే బాధ్యత నాది అని అన్నారు. తరుణ్ మాట్లాడతూ ఎమ్మెల్యే నరేందర్ చేసిన అభివృద్ధి కి మరొకసారి తూర్పు ఎమ్మెల్యే నరేందర్ విజయ దుందబి మొగివ్వనున్న సందర్బంగా బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరుగుతుంది. రానున్న రోజుల్లో భారీ చేరికలు వుంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, జక్కం ప్రవీణ్, అఖిల్, కళ్యాణ్, రాజు, సందీప్, ప్రశాంత్, అబిలాష్, రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఏం కేసీఆర్ ఎన్నికల మెనిఫెస్టో ప్రకటనతో గ్రామాలలో సంబరాలు



**పాలకుర్తి, అక్టోబర్ 15, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి పాక్షిగా ఎన్నికల మేనిఫెస్టో ప్రకటనతో మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపిపి నల్లా నాగిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటాలకు ఆదివారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మ్యానిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా ఉందని, ప్రజలందరికీ చేరువలో బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో ఉండటం హర్షణీయం అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీదే అధికారం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భూపోరాట నాయకురాలు కాకర్ల వెంకటమ్మ మృతి

### ఎర్రజెండా కప్పి నివాళులు కల్పించిన సిపిఎం



**పాలకుర్తి, అక్టోబర్ 15, మనం న్యూస్:** మండలంలోని మంచుప్పుల గ్రామానికి చెందిన భూపోరాట నాయకురాలు. సిపిఎం సభ్యురాలు కాకర్ల వెంకటమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందినది. సిపిఎం ఆధ్వర్యంలో ఆమె భౌతికాయం మీద ఎర్రజెండా కప్పి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు లు పాల్గొని మాట్లాడుతూ వెంకటమ్మ మరణించడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంచుప్పుల భూ పోరాటంలో వారు కీలక పాత్ర పోషించారని వారి పాత్ర మరువలేనిదని అన్నారు. సిపిఎం నాయకులు ప్రజా ఉద్యమ నాయకులు, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించి. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని అన్నారు. మంచిపుల గ్రామంలో వారి కుమారులను భూపోరాటం, భూస్వామ్య బావాజాలానికి వ్యతిరేకంగా పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించేదని, పోరాటానికి వారి కుమారులు ప్రోత్సహించారని, అలాంటి మాతృమూర్తి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు తూటి దేవదానం, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, కెవిపిఎస్ జిల్లా నాయకులు గడ్డం యాదగిరి, సిపిఎం శాఖ కార్యదర్శి కాకర్ల బాబు, కాకర్ల పద్మ, నందు, డి సోమన్న, నరసయ్య, వారి కుమారులు కాకర్ల రమేష్, కాకర్ల బాబు, లక్ష్మి, సోమయ్య తో పాటు వారి కుటుంబ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి





### అరుణోదయ డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ రుక్మాకర్ రెడ్డి

**హసన్‌పర్తి, అక్టోబర్ 15, మనం న్యూస్ :** విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని అరుణోదయ విద్యాసంస్థల డైరెక్టర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వద్దుల రుక్మాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం అరుణోదయ జూనియర్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పేస్ట్ వెల్కమ్ పార్టీ రామారంలోని తులసి గార్డెన్ లో నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభంలో కళాశాల డైరెక్టర్లు సరస్వతి మాత ఫోటోకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ వద్దుల రుక్మాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా అరుణోదయ జూనియర్ కాలేజీని నడిపిస్తూ ఎంతోమంది పేద విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, తయారు చేసినట్లు తెలిపారు. మా విద్యార్థులు సక్సెస్ కావడంలో ఉపాధ్యాయుల పాత్ర అమోఘమని కొనియాడారు. ఐఐటి, జేఈఈ, నిట్, ఎంసెట్ లాంటి కాంపిటీషన్ పరీక్షలలో సత్తా చాటిన మా విద్యార్థులకు మెడికల్ ఐఐటి నీటిలలో సీట్లు సాధించిన విద్యార్థులను సన్మానించిన సంతోషంగా ఉందన్నారు. గత రెండు సంవత్సరాల నుండి రాజస్థాన్ కోట లాంటి ప్రదేశాల నుండి రప్పించి ప్రతి సబ్జెక్టుల్లో నిష్ణాతులైన లెక్చలర్లతో బోధన చెప్పించడం మా ప్రత్యేకత అని తెలిపారు. భీమారంలోని తమ కళాశాలలో బాలురకు బాలికలకు వేరువేరుగా విశాలమైన ఏసీ క్యాంపస్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు విజయ్ కుమార్, సురేందర్ రెడ్డి, రాజు, లెక్చరర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి గెలుపు ఖాయం



**నర్సంపేట, అక్టోబర్ 16, మనం న్యూస్ :** నర్సంపేట నియోజవర్గం లో రాబోయే శాశ్వత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మాధవరెడ్డి గెలుపు ఖాయమని నియోజకవర్గ కన్వీనర్ తక్కలపెల్లి రవీందర్ రావు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే గా మరొకసారి గెలవడం ఖాయమని నేడు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల తొలి జాబితాలో నర్సంపేట నుండి దొంతి మాధవ రెడ్డికి నర్సంపేట టికెట్ కేటాయించడాన్ని హర్షిస్తూ నర్సంపేట పట్టణ కేంద్రంలో పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో కూడలి వద్ద టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు. నర్సంపేట నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకునే మాజీ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి గెలుపు నల్లేరు నడకే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మాజీ ఎంపిపిచింతల సాంబారెడ్డి, చెన్నారవు పేట, నల్లబెల్లి మండల అద్యక్షులు భూక్య గోపాల్ నాయక్, చిట్యాల తిరుపతి రెడ్డి, పట్టణ నాయకులు మొటం రవి, గంధం నరేందర్, మెరుగు సాంబయ్య, గొర్రె నవీన్, డిష్ బాబా, గిరగాని రమేష్, తిరుపతి రావ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, అక్కల్ చెడ సర్పంచ్ తూటి పావని రమేష్, గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు పులిశేరు రాజేందర్, ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, భూక్య సురేష్, వీరు నాయక్, శివ, రాజు, బాబు, రాకేష్, పవన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతిబింబం





## -చల్లా జ్యోతి

**గీసుగొండ, అక్టోబర్ 15, మనం న్యూస్ :** కొమ్మాలలో బతుకమ్మ వేడుకల్లో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతిబింబమని చల్లా జ్యోతి అన్నారు. ఆదివారం గీసుగొండ మండలం కొమ్మాల గ్రామంలో బతుకమ్మ వేడుకల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్లా జ్యోతి మాట్లాడుతూ ప్రపంచంలో అనేక జాతులు ఉన్నా, ప్రకృతిని ఆరాధించే ఏకైక జాతి తెలంగాణ జాతి అన్నారు. ప్రకృతిని ఆరాధించే ఈ బతుకమ్మ పండుగ సంస్కృతి తెలంగాణ పేరును విశ్వవ్యాప్తం చేసింది అన్నారు. ఆడపడుచులు అంతా ఒకచోట చేరి సాంప్రదాయం ఉట్టిపడేలా, ఊరంతా ఒకటై తమలో బీదా గొప్పా వర్ణం, వర్గం అంతా ఒకటే అంటూ జరుపుకునే సాంస్కృతిక పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, చరిత్ర, పురాణాలు మేళవిస్తారని అన్నారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయన్నారు. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉందన్నారు. అందుకే బతుకమ్మ అంటే ప్రకృతి పండుగ, బతుకమ్మ అంటే పూల పండుగ, బతుకమ్మ అంటే మనిషి ప్రకృతితో మమేకం అయ్యే అత్యంత అరుదైన అద్భుతమైన పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## జగన్ పై పోరాటంలో మేమంతా

# చంద్రబాబు నాయుడు వెంటే నడుస్తాం



**కరీంనగర్, అక్టోబర్ 15 మనం న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపు మేరకు, పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు రొడ్డ శ్రీధర్ ఆధ్వర్యంలో,పార్లమెంట్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గంగాధర కనకయ్య ముదిరాజ్ నాయకత్వంలో న్యాయానికి సంకెళ్లు తాడేపల్లి ప్యాలెస్ లోని పిచ్చి జగన్ కుట్రలు దేశానికి చాటేలా 7.00 గంటల నుండి 7.05 నిమిషాల వరకు చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా విన్నుతన కార్యక్రమం చేతులకు తాళ్లతో, నల్ల రిబ్బన్లతోని సంకెళ్లు వేసుకుని సంఘీభావం తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ న్యాయానికి ఇంకెన్నాళ్లు సంకెళ్లు వేస్తావు సైకో జగన్ రెడ్డి. ఒక్క ఆధారం లేకుండా నిజాయితీ గల మా చంద్రబాబును నిర్బంధించి 37 రోజులు పూర్తయ్యాయి. ముందు నీకు కూడా ఒక గొయ్యి త్రవ్వబడి ఉంది. మా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు.బయటకు రాగానే నీ బేయిల్ రద్దు చేయించి నిన్ను కటకటాల వెనుక ఉంచడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. నిజాయితీపరుడైన నాయకుడిని అక్రమంగా నిర్బంధించావు, అధికారం శాశ్వతం కాదు ఎవరు నమ్ముతారు. నాయుడు అక్రమ అరెస్టును జగన్మోహన్ రెడ్డి చాకచక్యంగా కేంద్రంపై నెట్టడం జరిగింది. కేంద్రంలోని పెద్దలకు ఇంకా జగన్ జపం ఎందుకు పిచ్చి జగన్ బేలు రద్దు చేయిం చండి.జగన్ బిజెపి కొంప ముంచే ప్రయత్నం చేస్తున్న కేంద్రం గమనించకపోవడం మోడీ అవివేకం కాదా వాజీపాయ్ పాలన ఎలా ఉంది,మోడీ పాలన ఎలా ఉంది ప్రజలు గమనిస్తున్నారు. ప్రధాని మోడీ, హెూంమంత్రి అమిషాలు జగన్ అరాచక పాలన అంతముందించే దిశగా అడుగులు వేయండి. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు స్పందించి ఆయననూ నిర్దోషిగా విడుదలకు సహకరిస్తే బిజెపికి తెలుగు రాష్ట్రాల్లో భవిష్యత్తు ఉంటుంది. లేకుంటే ఎన్డీఏ పోయి ఇండియా వస్తుంది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కళ్యాణపు ఆగయ్య, మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎడ్ల వెంకటయ్య, పార్లమెంట్ ఉపాధ్యక్షులు సందబోయిన రాజేశం, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తీగుట్ల రమేష్, పార్లమెంట్ అధికార ప్రతినిధి బాబు, సాన మునిరాజ్, నరేంద్ర దత్తు, సాన రామేశ్వర్ రెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టో విడుదలతో మండలం పార్టీ శ్రేణులలో సంబరాలు



**రఘునాథపల్లి, అక్టోబర్ 15, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ ప్రజల సంక్షేమం కొరకు అసెంబ్లీ ఎన్నికల సమిపిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు, ఎన్నికల ఇన్చార్జిలతో కలిసి బేటీ అయ్యారు. అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా కలిసి మండల కేంద్రంలోని అండర్ పాస్ వద్ద బాణా సంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు మారుజోడు రాంబాబు, జడ్పీటీసీ బొల్లం మణికంఠ (అజయ్), బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్, మండల సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ నామాల బుచ్చయ్య, నాయకులు మల్కాపురం లక్ష్మయ్య, జేరిపోతుల మహేందర్, గైని శ్రీనివాస్, యాకుబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి కళా సంస్థ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు



**నల్లబెల్లి, అక్టోబర్ 15, మనం న్యూస్:** నల్లబెల్లి మండల కేంద్రంలోని హనుమాన్ దేవస్థానం ప్రాంతంలో వాగ్దేవి కళా వేదికపై ఆదివారం పురోహితులు శ్రీనివాస్ శర్మ అమ్మవారిని ప్రతిష్టించి మొదటిరోజు స్వర్ణ కవచాలంకృతా దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత రాముని అరుణ చంద్రమౌళి దంపతులు, రామిని బ్రదర్స్, అమ్మవారి నిత్య ప్రసాదదాత గంగిశెట్టి విజయ శ్రీనివాస్ గుప్తా, వాగ్దేవి కళా సంస్థ గౌరవ అధ్యక్షుడు సామల వీరన్న, అధ్యక్షుడు ఉడుత భాస్కర్, ప్రధాన కార్యదర్శి నవీన్, ముఖ్య సలహాదారులు బొద్దుల సాంబమూర్తి, పోశెట్టి పైడిరాజు, విష్ణు రాజు ప్రభాకర్ ఇతర కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మేనిఫెస్టోతో అన్ని వర్గాల వారికి అభివృద్ధి

### -జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నవీన్ రావు

**డోర్నకల్ అక్టోబర్ 15 మనం న్యూస్:**
ప్రగతి భవన్ లో సీఎం కేసీఆర్ 2023 అసెంబ్లీ ఎన్నికలకు బిఆర్ఎస్ మేనిఫెస్టోను విడుదల చేశారు.ఈ సందర్భంగా డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆదేశాల మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మరిపెడ మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, మైనార్టీ నాయకులు,సర్పంచ్ లు,ఎంపీటీసీ,వార్డ్ కౌన్సిలర్లు పాల్గొని స్థానిక ప్రభుత్వ అతిథి గృహం ముందు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు అనంతరం నవీన్ రావు మాట్లాడుతూ రైతు బంధు ఎకరాకు ఏడాదికి రూ.16,000,తెల్ల కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పథకం ఒక కుటుంబానికి 4000 రూపాయలు భీమా చెల్లించి ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తున్నారు.(సాధారణ మరణానికి కూడా వర్తించెలా),ప్రతి రేషన్ కార్డు దారునికి సన్న బియ్యం పంపిణీ(తెలంగాణ అన్నపూర్ణ పథకం),ఆసరా పింఛన్లు రూ.5 వేలకు పెంపు,వికలాంగుల పింఛన్ 6 వేలకు పెంపు,అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ.3 వేలు (సౌభాగ్య లక్ష్మీ పథకం),అర్హులైన లబ్ధిదారులకు 400 రూపాయలకే సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిమితి 15 లక్షలకు పెంపు చేశారన్నారు.

# విద్యార్థుల చేతిలో బిఆర్ఎస్ పార్టీ ఓటమి ఖాయం

### -కెసిఆర్ కుటుంబాన్ని ఓడించి ఇంటికి పంపుతాం : ఎస్ఎఫ్ఐ

**పరకాల అక్టోబర్ 15 మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం విద్యార్థులకు నిరుద్యోగులకు దొంగ హామిలు ఇచ్చి మోసం చేసిందని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కెసిఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో విద్యార్థులు నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదు అన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య ఇంటికొ ఉద్యోగం



ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఇంకా ఇలాంటి ఎన్నో హామీలు ఇచ్చారన్నారు అలాగే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3016 రూపాయలు అలాగే ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నిరుద్యోగుల ప్రాణాలు తీశారన్నారు. నిరుద్యోగుల జీవితాలతో కేసీఆర్ ప్రభుత్వం ఆడుకుంటుంది అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం వలన నిరుద్యోగులు ఈ తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో ఎంతోమంది ఆత్మహత్య చేసుకుని చనిపోయారు అన్నారు తెలంగాణ రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇప్పుడు వరకు వెయ్యలేదన్నారు .దాదాపు తెలంగాణ రాష్ట్రంలో ఐదువేల కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్ మెంట్ పెండింగ్లో ఉన్నాయన్నారు రాష్ట్రంలో సగనికి సగం గురుకులాలకు హాస్టల్స్ కు సొంత భవనాలు లేవన్నారు.పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్య%శీ% వలెనే తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగం భ్రష్టు పట్టిందన్నారు ఇప్పుడు జరగబోయే ఎన్నికలలో విద్యార్థులు నిరుద్యోగులు ప్రజలు కేసీఆర్ యొక్క కుటుంబ పాలనను అంతం చేసి వారిని ప్రగతి భవన్ నుండి ఫామ్ హౌస్ కు పంపుతారని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ పరకాల మండల నాయకులు బొజ్జ హేమంత్, శశాంక్ సనత్ దేవా రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# పరకాల ఎమ్మెల్యే బరిలో ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్

**పరకాల అక్టోబర్ 15 మనం న్యూస్ :** పరకాల మండలం లక్ష్మీపురం గ్రామ గౌడ ముద్దుబిడ్డ ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి తనదైన శైలిలో ప్రజల ఆదరాభిమానాలు పొందుతూ ప్రజల గుండెల్లో దేవుడిలా నిలిచి పుట్టి పెరిగిన గ్రామం లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ గా స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి అధికార పార్టీపై అధిక మెజార్టీతో గెలుపొంది తన సత్తా చాటుకుని అధికార పార్టీ అవలంబిస్తున్న మూర?త్వం పై విమర్శల వర్షం కురిపిస్తూ అధికార పార్టీని కనుమరుగు చేయాలంటే తెలంగాణ రాష్ట్రంలో రాజన్న రాజ్యం రావాలని ఏకైక



లక్ష్యంతో మల్లేశం గౌడ్ తెలంగాణ రాష్ట్ర వైఎస్ఆర్ టిపి వ్యవస్థాపక అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాయకత్వంలో పనిచేస్తూ అతి తక్కువ రోజులలో పరకాల నియోజకవర్గ బాధ్యతలు చేపట్టి అరుదైన గౌరవం తెచ్చుకున్న మల్లేశం గౌడ్ కు పరకాల వైయస్సార్ టిపి పరకాల ఎమ్మెల్యే అభ్యర్థిగా 100% మల్లేశం గౌడ్ పేరు ఖరారు కావడంతో పరకాల నియోజకవర్గం బిసి బిడ్డలు హర్షం వ్యక్తం చేస్తున్నారు . ఒక నిరుపేద కుటుంబంలో గౌడ ముద్దు బిడ్డగా పుట్టిన మల్లేశం గౌడ్ అతి చిన్న వయస్సులో లో రాజకీయ ఓనమాలు నేర్చుకొని రాజకీయంగా అంచలంచ లుగా ఎదుగుతూ ఎమ్మెల్యే అభ్యర్థి రేసు లో ఉండడాన్ని పలువురు బీసీ నాయ కులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ..

# పరకాలలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**పరకాల అక్టోబర్ 15 మనం న్యూస్ :** భారత మాజీ రాష్ట్రపతి భారత రత్న స్వర్గీయ.ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని , సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని అమరధామంలో, పరకాల శాసన సభ్యులు . చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం, బిఆర్ఎస్ పార్టీ పరకాల పట్టణ కమిటి ఆధ్వర్యంలో స్వర్గీయ. ఏపీజె అబ్దుల్ కలాం చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో జన్మించిన స్వర్గీయ. ఏపీజె అబ్దుల్ కలాం చిన్ననాటి నుండే కష్టపడి చదువుకుంటూ, విధులలో న్యూస్ పేపర్ వేస్తూ, క్రమశిక్షణతో ఎదిగి, ఉన్నత



విద్యను అభ్యసించి, ఏరో స్పేస్ ఇంజనీరింగ్ కోర్సు పూర్తిచేసి, పరిశోధనలపై ఆసక్తితో డి పి ఆర్ ఓ గా ఇస్రోలో చేరి, భారత దేశం గర్వించదగిన విధంగా దేశ సాంకేతిక విజ్ఞాన రంగానికి ఎనలేని కృషి చేసారని, మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పిలవబడ్డాడని అన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్,మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్,ఏకు రాజు,పిఎసిఎస్ డైరెక్టర్ పంచగిరి శ్రీను,ఏఎంసి మాజీ డైరెక్టర్ నక్క చిరంజీవి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండి వెంకటేష్,బోట్ల నరేష్,ఏకు రఘుపతి,బొచ్చు జెమిని,బొచ్చు శ్రీను,దుప్పటి సుజన్,రత్న రామకృష్ణ,ఏకు కృష్ణ,పోచనపల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు..

# అయ్యప్ప ట్రేడర్స్ ఎదుట అన్నదాతల ఆందోళన



**పరకాల అక్టోబర్ 15 మనం న్యూస్ :**

పరకాల పట్టణ కేంద్రంలోని అయ్యప్ప ట్రేడర్స్ ఎదుట అన్నదాతలు ఆందోళనకు దిగారు. అయ్యప్ప ట్రేడర్స్ వద్ద నడికుడ మండల కేంద్రానికి చెందిన సుమారు 60 మంది రైతులు మైక్రో కంపెనీ వారి సుహాసిని మిర్చి విత్తనాలు 150 ఎకరాలకు సంబంధించిన విత్తనాలు రైతులు కొనుగోలు చేసి విత్తనం నాటి 50 రోజులు గడిచిన చెట్టు పెరగకుండా తల్లి వేరు పుట్టకుండా పెట్టిన చెట్టు పెట్టిన లాగానే ఉంటుందని పలుమార్లు పరకాల పట్టణ కేంద్రంలోని అయ్యప్ప ట్రేడర్స్ యజమానులకు రైతుల మందరం వెళ్లి విన్నవించుకున్న మైక్రో కంపెనీ వారిని పంపిస్తామని తెలియజేసి ఒకరిని పంపించి చూసుకు వెళ్ళడం జరిగింది. తప్ప ఇప్పటివరకు అన్నదాతలకు హామీ ఇచ్చింది. ఏది లేదు అని అన్నదాతలను మోసం చేసిన మైక్రో కంపెనీ వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అన్నదాతలకు న్యాయం చేయాలని రైతులు అయ్యప్ప ట్రేడర్స్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అన్నదాతలకు అండగా ఉండే అధికారులు కరువు కావడంతో పరకాల పట్టణ కేంద్రంలో నకిలీ విత్తనాలు అధికంగా చలామణి ఎక్కువైపోతుందని విత్తనాలు నాటిన నుండి నేటి వరకు మొక్కలు పెరగడం లేదని ఎన్నిసార్లు అయ్యప్ప ట్రేడర్స్ యజమానికి చెప్పిన కంపెనీ వారు పట్టించుకోవడంలేదని కుంటి సాకులు చెబుతూ అన్నదాతలను ఇబ్బంది పెడుతున్నారని కంపెనీ వారిపై షాపు యజమాని పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మీడియా పరంగా మాకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు..

## పరకాలలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు



**పరకాల అక్టోబర్ 15 మనం న్యూస్ :** పరకాల పట్టణ కేంద్రంలో ప్రసిద్ధ శైవ క్షేత్రం గా విరాజుల్లుతున్న శ్రీ భవానికుంతమేశ్వర ఆలయంలో శ్రీదేవి అమ్మవారు కొలువుదీరారు. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ గందె వెంకన్న తెలిపారు. శ్రీచక్రార్చన,నవావర్ణార్చన,విశేషోత్సవము,నిత్యోపాసన,నిర్వహించడం జరిగినది.ఆదివారం అమ్మవారిని దర్శించినవారికి సర్వసౌభాగ్యములు కలుగుతాయని ప్రముఖ శైవాగమ పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ తెలిపారు. సోమవారం అమ్మవారిని బ్రహ్మచారిణీక్రమములో గాయత్రీదేవిగా అలంకరించబడును.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ చైర్మన్ వెంకన్న తెలియజేశారు.

## జాతీయ క్రీడలకు అంపైర్ గా కొమ్ము రాజేందర్

**కేసముద్రం అక్టోబర్ 15 మనం న్యూస్:**
ఈనెల 19 నుండి 24 వరకు గోవాలో జరిగే "జాతీయ క్రీడలకు" ఇనుగుర్తి వ్యాయామం ఉపాధ్యా యుడు, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ అంపైర్ కొమ్ము రాజేందర్ ఎన్నికైనట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాఎం ఎస్. రమేష్ కుమార్, డాఎపి, రమేశరెడ్డిలు తెలిపారు.ఈ జాతీయ క్రీడలకు దేశంలోని అనేక మంది క్రీడాకారులు వస్తున్నారని, గతంలో రాజేందర్ అనేక జాతీయ, అంతర్జాతీయ, బ్యాడ్మింటన్ పోటీలకు అంప్లెర్ గా వ్యవహారించాడని తెలిపారు.ఏంపికైన రాజేందర్ ను అసోషియేషన్ కోశాధికారి, డి.నాగకిషన్, ఉపాధ్యక్షులు, వి. మోహన్ రావు, రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోషియేషన్ సంయుక్త కార్యదర్శి డా: యం. జితేందర్ రెడ్డి, శ్యాంకుమార్, ప్రసాద్, శ్రీధర్, కిశోర్, భాస్కర్, తదితరులు అభినందించారు.

## బీఆర్ఎస్ మానిఫెస్టోతో కార్యకర్తల సంబరాలు



**కేసముద్రం అక్టోబర్ 15 మనం న్యూస్:**
కేసముద్రం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఆరోగ్యశ్రీ కి 15 లక్షలు పెంచటం, కెసిఆర్ భీమా లాంటి పథకాలు , పేదవాడి పై కెసిఆర్ కు గల ప్రేమను చూపుతున్నాయని, ఈ దెబ్బతో ప్రతిపక్ష పార్టీలు పాతాళంలోకి వెళ్ళటం ఖాయమని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమోహన్, జడ్పిటీసి శ్రీనాథ్ రెడ్డి, మార్కెట్ చైర్ పర్సన్ సుహాసిని దుర్గేష్ , మాదరపు సత్యనారాయణ, కముటం శ్రీనివాస్, సట్ల వెంకన్న, కూన భద్రాద్రి, టౌన్ అధ్యక్షుడు గూగుల్ వీరు నాయక్, తోనుపునూరి సాయి, నల్లా కిరణ్, భీమా, మిట్ట గడుపుల మహేందర్, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ మేనిఫెస్టో విడుదల చేసిన కేసిఆర్‌కు పాలాభిషేకం



**వరంగల్ జిల్లా అక్టోబర్ 15 మనం న్యూస్:**
భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా మహిళలకు పెద్దపీట వేస్తున్న సందర్భంగా 23వ డివిజన్ గోపాల్ స్వామి గుడి చౌరస్తాలో కెసిఆర్ కి పాలభిషేకం చేసిన 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ. అనంతరం ఒక్కరికి ఒక్కరు స్వీట్లు పచ్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి, డివిజన్ అధ్యక్షుడు, డివిజన్ ముఖ్య నాయకులు, మహిళ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న జక్కుల దంపతులు

**వరంగల్ జిల్లా అక్టోబర్ 15 మనం న్యూస్:**



గ్రేటర్ వరంగల్ మున్సి పాలిటీ కార్పొరేషన్ పరిధి లోని 62 వ డివిజన్ కాజీపేట పట్టణంలో శ్రీభ్రమరాంబిక మల్లికార్జునస్వామి దేవాలయం ఎదురుగా శివశక్తియూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీదేవి శరన్నవరాత్రిఉత్సవ వేడుకల్లో భాగంగా ఘనంగా నిర్వహించిన అమ్మవారి విగ్రహప్రతిష్ట విశిష్టపూజలో, హెూమము కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ జక్కుల దంపతులు రమా రవీందర్ యాదవ్.అనంతరం ఆ అమ్మవారిని వేడుకుంటూ కాజీపేట పట్టణ ప్రజలు, 62వ డివిజన్ ప్రజలు, అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఐనవోలు ప్రవీణ్ శర్మ, మెట్టుపల్లి రామరవీందర్, శ్రీధర్, రంజిత్, శివశక్తియూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు, స్థానికులు, కాలనీవాసులు, దేవాలయ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మునగాలలో రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సమావేశం



**మునగాల,అక్టోబర్15 మనం న్యూస్:**
గాల మండల కేంద్రం నారాయణ గూడెం రోడ్ లో ఉన్న మునగాల పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఆదివారం రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పొనుగోటి భుజంగరావు పాల్గొని మాట్లాడుతూ.... రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆర్ఎంపి మరియు పిఎంపీల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ, న్యాయం జరిగేంతవరకు నిరంతరం పోరాటం సాగిస్తున్నామని, అసోసియేషన్ జిల్లాలో బలంగా ఉందన్నారు.గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపీలు వారి పరిమితికి మించి ప్రవర్తించటం గాని, స్థాయిని మించి వైద్యం కానీ చేయవద్దని ఆర్ఎంపీలకు సూచించారు. ఆర్ఎంపీలు పరిధికి మించి ప్రవర్తించవద్దని స్థాయిని మించిన వైద్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి మరియు పిఎంపీలకు గుర్తింపు కార్డులను అందజేశారు. సమావేశంలో రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా దొంతగాని రవిబాబును,మునగాల మండల కార్యదర్శిగా చిరందాసు ఉపేంద్ర చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం ఆర్.కే హాస్పిటల్ ఖమ్మం వైద్యులు సీజనల్ వ్యాధులపై మరియు క్యాన్సర్ ప్రాథమిక లక్షణాలను ఎలా గుర్తించాలో ఆర్ఎంపీలకు అవగాహన కలిగించే విధంగా సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ సమావేశంలో రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ నాయకులు గుణగంటి వెంకన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎస్పీ వెంకటప్పయ్య,జిల్లా క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు ఎస్.కే మన్సూర్, భూతం శ్రీను,తురక ఉపేందర్,తాళ్లపల్లి భాస్కర్ గౌడ్,సురభి కాంతారావు,ఎల్. నవీన్ కుమార్,ఎస్ కే అబ్దుల్ రహీం,భగత్ సింగ్,వేలుగురి అనిల్ కుమార్,చెరుకు పురుషోత్తం (బాబు),ఎస్ కే ఖా ద ర్ , జా నీ , ప్ర వీ ణ్ , సా ంబ , క న కా చా రి , గౌ న్ , వి ర బా బు , స్వామి,రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతిభింబం

### -కొమ్మాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి



**వరంగల్, అక్టోబర్ 15 మనం న్యూస్:**
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతిబింబమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి అన్నారు. ఆదివారం గీసుగొండ మండలం కొమ్మాల గ్రామంలో బతుకమ్మ వేడుకల్లో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్లా జ్యోతి మాట్లాడుతూ ప్రపంచంలో అనేక జాతులు ఉన్నా, ప్రకృతిని ఆరాధించే ఏకైక జాతి తెలంగాణ జాతి అన్నారు. ప్రకృతిని ఆరాధించే ఈ బతుకమ్మ పండుగ సంస్కృతి తెలంగాణ పేరును విశ్వవ్యాప్తం చేసింది అన్నారు. ఆడపడుచులు అంతా ఒకచోట చేరి సాంప్రదాయం ఉట్టిపడేలా, ఊరంతా ఒకటై తమలో బీదా గొప్పా వర్ణం, వర్గం అంతా ఒకటే అంటూ జరుపుకునే సాంస్కృతిక పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, చరిత్ర, పురాణాలు మేళవిస్తారని అన్నారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయన్నారు. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉందన్నారు. అందుకే బతుకమ్మ అంటే ప్రకృతి పండుగ, బతుకమ్మ అంటే పూల పండుగ, బతుకమ్మ అంటే మనిషి ప్రకృతితో మమేకం అయ్యే అత్యంత అరుదైన అద్భుతమైన పండుగ బతుకమ్మ పండుగ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



**వరంగల్, మనం న్యూస్:**
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా వరంగల్ తూర్పు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా భీ-పామ్ అందుకున్న వరంగల్ తూర్పు నన్నపునేని నరేందర్.



**వరంగల్, మనం న్యూస్:**
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా భీ-పామ్ అందుకున్న వినయ్ భాస్కర్


జనగామ
జన చేతనం
బీఆర్ఎస్
జయకేతనం
బహిరంగ సభ
ప్రభుత్వ మెడికల్ కాలేజీ గ్రౌండ్స్
సిద్దిపేట రోడ్, జనగామ
16-10-2023
సోమవారం
మం. 2:00 గం. లకు
కారు గుర్తుకే ఓటేద్దాం!
తెలంగాణను గెలిపిద్దాం!!
వస్తున్నది తెలంగాణ ప్రగతి రథం
మన జనగామకు బీఆర్ఎస్ ప్రచార పథం
అసెంబ్లీ ఎన్నికల ప్రచార
శంఖారావం పూరించేందుకు
మొట్టమొదటిగా జనగామకు వస్తున్న
హ్యాట్రిక్ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షుడు
తెలంగాణ ప్రజల గుండె చప్పుడు
కె.చంద్రశేఖర్‌రావు గారికి
స్వాగతం.. సుస్వాగతం
కారు గుర్తుకే
మన ఓటు
డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి
బీఆర్ఎస్ అభ్యర్థి - జనగామ నియోజకవర్గం
BRS
BRS